అన్నారం దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎర్రబెల్లి, అరూరి

రెండో రోజూ వైభవంగా దర్గా ఉత్సవాలు

పర్వతగిరి, జనవరి 28: అన్నారం షరీఫ్ దర్గాలో ఉత్సవాలు రెండో రోజు ఆదివారం ఘనంగా జరిగాయి. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బాబాకు చాదర్, పూలమాలలు సమర్పించారు. ముజావర్ పాషా నేతృత్వంలో గంధం సమర్పించారు. అనంతరం మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం హయాంలో అన్నారం షరీఫ్ దర్గా అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం దర్గాను మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కమల, పీఏసీఎస్ చైర్మన్ మనోజ్‌కుమార్, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు, ఎండీ సర్వర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్, బీఆర్‌ఎస్ చేర్యాల నాయకులు సయ్యద్ ఇక్బాల్, సయ్యద్ అఫ్రోజ్, సయ్యద్ బాబా, ఫెరోజ్ పాల్గొన్నారు.

'విశ్వకవిగా రాణిస్తున్న సిరాజుద్దీన్'

కవి సిరాజుద్దీన్‌ను సన్మానిస్తున్న కవులు

పోచమ్మమైదాన్, జనవరి 28: సాంస్కృతిక రాజధానిగా ప్రఖ్యాతిగాంచిన ఓరుగల్లులో తెలుగు కవి సిరాజుద్దీన్ విశ్వకవిగా మారడం చరిత్రకు నిదర్శనమని పలువురు వక్తలు కొనియాడారు. వరంగల్ పోచమ్మమైదాన్‌లోని ఇస్లామిక్ ఇన్ఫర్మేషన్ సెంటర్‌లో ఆదివారం రాత్రి తెలుగు, ఉర్దూ, ఇంగ్లిషు భాషలకు చెందిన కవి సిరాజుద్దీన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరాజుద్దీన్ నాలుగు దశాబ్దాలుగా విశ్వకవితలు రాస్తూ అసాధరణ కవిగా పేరొందారన్నారు. తాజ్ ముజ్జర్ అధ్యక్షతన జరిగిన సదస్సులో డాక్టర్ రామిష్ రహీమ్, వి.రవికుమార్, ఎంఏ రషీద్, ఇక్బాల్ దర్ద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిరాజుద్దీన్ వినిపించిన కవిత అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ, జనగామ, నర్సంపేట, మంచిర్యాల, కాగజ్‌నగర్, హైదరాబాద్ నుంచి వచ్చిన తెలుగు, ఉర్దూ, ఆంగ్ల భాషకు చెందిన కవులు పాల్గొన్నారు.

సమాజ హితాన్ని కోరుకునేదే కవిత్వం

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కవులు, మేధావులు

నర్సంపేట రూరల్, జనవరి 28: సమాజ హితాన్ని కోరుకునేదే కవిత్వమని, అదే ఎక్కువ కాలం కొనసాగుతుందని ప్రముఖ కవి దర్భాశయనం శ్రీనివాసాచార్య అన్నారు. పట్టణంలోని ఐఎంఏ హాల్‌లో కవి కేతిరెడ్డి యాకూబ్‌రెడ్డి రాసిన 'రెండు ప్రేమల వాన' పుస్తక సంపుటాన్ని ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కంది గోపాల్‌రెడ్డి, డాక్టర్ వీఎం.జయుడు, రాజేంద్రప్రసాద్‌రెడ్డి, సుబ్బారావు, కాసుల రవికుమార్, బండారి రాజ్‌కుమార్, దయాకర్, కుమారస్వామి, ప్రేమ్‌కుమార్, జగదీష్, మహేందర్, కల్యాణి, సుదర్శన్, శ్రీలేఖ, రంగస్వామి, హరీశ్‌గౌడ్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ములుగు జిల్లా, ములుగు మండలం, ములుగు గ్రామం వద్ద వ్యవసాయ భూమి ఎ. 1.00 గుంటల విస్తీర్ణం, సర్వే నం. 209/బి యొక్క దీని సరిహద్దులు: తూర్పు: అజ్మీరా భుంజి గారి వ్యవసాయ భూమి, పడమర: నంద నాయకుడు గారి వ్యవసాయ భూమి, ఉత్తరం: కోయిల సాంబయ్య గారి వ్యవసాయ భూమి, దక్షిణం: ఇతరుల వ్యవసాయ భూమి, మరియు ములుగు జిల్లా, ములుగు మండలం, పల్సాపల్లి గ్రామం వద్ద గల 180 చ.గజాల విస్తీర్ణంలో గల ఇల్లు ఇ.నెం. 13-138 మరియు సరిహద్దులు: తూర్పు: భుజగుంట్ల మొగిలి గారి ఇల్లు, పడమర: కొనుపుల సమ్మయ్య గారి ఇల్లు, ఉత్తరం: రోడ్, దక్షిణం: బంధ కుమారస్వామి గారి ఇల్లు. పైన తెల్పిన 2 ఆస్తులు మరణించిన తోట రాధమ్మ వారసులు (అగ్నేట్స్) అయిన నా క్లయింట్లు వేలుపుల లక్ష్మి మరియు ఆమె ఇతర కుటుంబ సభ్యులకు చెందినవి. దీనికి సంబంధించి పార్టిషన్ మరియు విడి స్వాధీనత కొరకు ఒక సివిల్ దావాను గౌరవనీయ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎట్ ములుగు ఫైలుపై O.S.No. 95/2023 ప్రకారం ఫైలు చేయబడింది మరియు అది పెండింగ్‌లో ఉంది. విషయం అనగా పై సదరు O.S.No. 95/2023 యొక్క సూట్ షెడ్యూల్ ఆస్తులు ఐటం నం.1 మరియు ఐటం నం.2 అయిన పై సదరు వ్యవసాయ భూమి మరియు ఇంటి ఆస్తికి సంబంధించి ఏ విధమైన అమ్మకం లావాదేవీ/ఒప్పందం అనుమతించబడదు అని సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది. ఏవేని అటువంటి లావాదేవీలు జరిపినట్లయితే, అది వారి స్వంత నష్టపూరి అవుతుంది మరియు సదరు లావాదేవీలు న్యాయస్థానంలో చెల్లనివిగా పరిగణించబడతాయి. అందువల్ల ఈ ప్రకటన

సం/- మహమ్మద్ అజామ్, అనీస్ ఫాతిమా,
M.K. తన్వీరుద్దీన్, అడ్వకేట్స్
ఇం.నం. 11-23-1419/1, దేశాయిపేట్ రోడ్, వరంగల్,
సెల్: 8801177977

31న జాబ్ మేళా

పోచమ్మమైదాన్, జనవరి 28: వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువత కోసం ఈ నెల 31న నర్సంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు వరంగల్ జిల్లా ఉపాధి అధికారి ఎన్ మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో హోం హెల్త్ కేర్ లిమిటెడ్, ఆక్సిస్ బ్యాంకు అండ్ హెచ్‌ఐ హెచ్‌ఆర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ధరణి ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల్లో బిజినెస్ డెవలప్‌మెంట్, నర్సెస్, ఎగ్జిక్యూటివ్ ప్యాకర్, ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొవైడర్, డెలివరీ బాయ్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, లీడర్స్‌గా పని చేసేందుకు సుమారు 250 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. వివరాలకు 9177097456 నంబర్‌లో సంప్రదించాలని ఆమె సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

SERVICE

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

HOSTEL FOR SALE

★సుబేదారి నందు గల గర్ల్స్ హాస్టల్ ఫర్నిచర్‌తోని అమ్మబడును. హాస్టల్లో ఉండి వంట చేయుటకు వంట మనిషి కావలెను. (లేడీస్). సంప్ర. సెల్: 8328620934
NTW-323251

CHANGE OF NAME

I, the undersigned VANITHA GADE (New Name), previously called VANITA. G (Old Name), R/o.H.No 29-1-96/1, Manthrapuri Colony, Near Yerragattu Gutta X Road, Hasanparthy Mandal, Hanumakonda District, Telangana State-506 371, India, and solemnly declare.

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

సైనిక్ స్కూల్‌ను తరలిస్తే సహించం

- వరంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దాలి
- మంజూరైన అభివృద్ధి పనులు పూర్తి చేయాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

సైనిక్ స్కూల్ తరలింపు ప్రతిపాదన పత్రాలను చూపుతున్న ఎమ్మెల్యే కడియం

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 28 : కేంద్ర ప్రభుత్వం వరంగల్‌కు 2016లో మంజూరు చేసిన సైనిక్ స్కూల్‌ను తరలిస్తే సహించేది లేదని మాజీ మంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. దీనిని వెంటనే అడ్డుకోకుంటే ఆందోళన చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం వరంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో అనేక విద్యాసంస్థలను ఇక్కడ కేటాయించిందని తెలిపారు. తాను విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు వరంగల్‌కు వెటర్నరీ, అగ్రికల్చర్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, సైనిక్ స్కూల్ తీసుకొచ్చానని గుర్తుచేశారు. హెల్త్ యూనివర్సిటీ కూడా తీసుకొచ్చామని, సైనిక్ స్కూల్ మాత్రమే ఇంకా ప్రారంభం కాలేదన్నారు. 2016లో కేంద్ర ప్రభుత్వం రాష్ర్టానికి ఒక సైనిక్ స్కూల్‌ను మంజూరు చేస్తే నాటి సీఎం కేసీఆర్ దీనిని వరంగల్‌కు కేటాయించారని వివరించారు. ఇందుకోసం ధర్మసాగర్ మండలం ఎలుకుర్తిలో 49.32 ఎకరాల స్థలాన్ని గుర్తించామన్నారు. దీనిపై 2015 మార్చిలో రాష్ట్ర ప్రభుత్వంతో కేంద్ర రక్షణ శాఖకు అంగీకారం కుదుర్చుకొని ఒప్పందం చేసుకుందన్నారు. ఇటీవల ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్ రాష్ర్టానికి మరో సైనిక్ స్కూల్ కావాలని కేంద్ర మంత్రులను కోరినట్లు తెలిసిందని ఆయన తెలిపారు. దేశంలోని వివిధ రాష్ర్టాలకు కేంద్రం కొత్తగా 100 సైనిక్ స్కూళ్లను మంజూరు చేయాలని ఆలోచిస్తున్నట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయన్నారు. కానీ మన రాష్ర్టానికి కొత్తగా సైనిక్ స్కూల్ ఇచ్చేందుకు సంసిద్ధంగా లేకపోవడం వల్ల గతంలో వరంగల్‌కు మంజూరైన సైనిక్ స్కూల్‌ను కంటోన్మెంట్‌లో ఏర్పాటుచేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసిందన్నారు. ఇందులో భాగంగా 50 ఎకరాల స్థలం కేటాయించాలని విద్యాశాఖ కంటోన్మెంట్ బోర్డుకు ప్రతిపాదనలు పంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సైనిక్ స్కూల్‌ను ఎలుకుర్తిలో ఏర్పాటుచేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తన పలుకుబడితో మరో సైనిక్‌స్కూల్ మంజూరు చేయించి ఎక్కడైనా ఏర్పాటు చేసుకుంటే తమకు అభ్యంతరం లేదన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు కొత్తగా విద్యాసంస్థలు తీసుకురాకపోయినా పర్వాలేదు కానీ, వరంగల్‌లో విద్యావకాశాలు మెరుగుపడేలా చూడాలని సూచించారు.

మంజూరైన పనులు ఆపొద్దు..

కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో, అమలు కాని 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని వాటిని నెరవేర్చేందుకు రూ.లక్ష కోట్లు అవసరమని, ఈ పరిస్థితుల్లో కొత్త పనులు చేపట్టకపోయినా పర్వాలేదు కానీ, గత ప్రభుత్వం ప్రారంభించిన, మంజూరు చేసిన పనులను పూర్తిచేయాలని కడియం సూచించారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో సీఆర్‌ఆర్, ఎంఆర్‌ఆర్, సీడీపీ, పీఎంజీఎస్‌వై కింద రూ.200 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు, కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు ఒక్కో భవనానికి గిరిజన సంక్షేమ శాఖ నుంచి రూ.20 లక్షల చొప్పున, గ్రామాలకు లింకురోడ్లు, స్టేషన్‌ఘన్‌పూర్‌లో బంజారా భవన నిర్మాణానికి రూ.2కోట్లు మంజూరు చేశామన్నారు. కేవలం గిరిజన సంక్షేమ శాఖ నుంచే రూ.78.50 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. మొత్తం రూ.278.50 కోట్లతో పలు శాఖల పనులుండగా వీటిలో కొన్ని వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు.

సర్పంచ్‌ల పదవీ కాలం పొడిగించాలి

సర్పంచ్‌ల పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించాలని కడియం కోరారు. సర్పంచులు గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టారని, వీటిని ప్రారంభించే సమయానికి వారి పదవీ కాలం ముగుస్తుందన్నారు. పనులు ప్రారంభించాలని సర్పంచ్‌లు కోరుతుంటే వీలు చూసుకుని వస్తామని మంత్రులు చెబుతున్నారని విమర్శించారు. జీపీలకు ప్రత్యేకాధికారులను నియమించి స్థానిక సంస్థలను తమ గుప్పిట్లోకి తీసుకోవాలని ప్రభుత్వం చూస్తున్నదని, ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హితవు పలికారు. ఎన్నికలు జరిగే వరకు ఇప్పుడున్న ప్రజాప్రతినిధులను కొనసాగించాలని కోరారు. సమావేశంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు బెలిదె వెంకన్న, రాపోలు మధుసూదన్‌రెడ్డి, బూర్ల శంకర్, నీల గట్టయ్య, ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, రజాక్ యాదవ్, వెంకటస్వామి, గట్టు రమేశ్, కందుల గట్టయ్య, రఘునాథపల్లి మండల అధ్యక్షుడు వారాల రమేశ్, సొసైటీ డైరెక్టర్ తోట సత్యం, జీడి రమేశ్, కనకం రమేశ్, మాజీ ఎంపీటీసీ గుర్రం పాతికుమార్, ఐలోని సుధాకర్, కడియం యువసేన అధ్యక్షుడు జీడి ప్రసాద్, సంపత్ రాజ్, పద్మారెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వివాహిత ఆత్మహత్య

ఖానాపురం, జనవరి 28: ఆర్థిక ఇబ్బందులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం మండలకేంద్రంలో జరిగింది. మృతురాలి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మండలకేంద్రానికి చెందిన పసునూరి పూజిత(35) భర్త రెండేళ్ల క్రితం మృతి చెందాడు. దీంతో ఆర్థిక కష్టాలు అధికమయ్యాయి. దీనికి తోడు కొడుకు, కుమార్తె చదువులకు ఆర్థిక సమస్యలు తలెత్తడంతో మనస్తాపం చెందిన ఆమె ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది.

పురుగుల మందు తాగి వ్యక్తి..

నర్సంపేట రూరల్, జనవరి28 : పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని మహేశ్వరం శివారు విఘ్నేశ్వర రైస్‌మిల్లు సమీపంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. సంగెం మండలం మొండ్రాయి గ్రామానికి చెందిన బోళ్ల రవి (46) ఆదివారం అత్తారిళ్లు అయిన నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామానికి వచ్చాడు. ఇదే గ్రామ శివారులో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన చుట్టుపక్కల వాళ్లు చికిత్స నిమిత్తం నర్సంపేటకు తీసుకరాగా, అప్పటికే రవి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. కాగా, రవి మృతికి కారణాలు తెలియాల్సి ఉంది.

ఆర్థికసాయం అందజేస్తున్న వెంకటేశ్వర్‌రెడ్డి

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

హసన్‌పర్తి, జనవరి 28: ఒకటో డివిజన్ పరిధి ముచ్చర్లలోని తేలుకుంట్ల లక్ష్మి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 3 వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట చిర్ర వీరస్వామి, శ్రీధర్, రాజేశ్, వెంకటేశ్ ఉన్నారు.

అనాథ పిల్లలకు..

నర్సంపేటరూరల్, జనవరి 28: మహేశ్వరం గ్రామానికి చెందిన బండి సురేశ్- మానస వేర్వేరు కారణాలతో కొంతకాలం క్రితం మృతి చెందగా, వారి ఇద్దరు పిల్లలు అనాథలుగా మారారు. తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ నాన్‌గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండమల్ల రవి ఆధ్వర్యంలో ఆదివారం ఉద్యోగులు ఆ పిల్లలకు రూ.42,116 ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మర్ద కృష్ణస్వామి, రంజిత్‌రెడ్డి, చెనమల్ల స్వామి, నరేశ్, పెండ్లి రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న సీఐ చంద్రమోహన్

రైల్వేస్టేషన్ ప్రాంగణంలో గంజాయి పట్టివేత

ఖిలావరంగల్, జనవరి 28: రైళ్లలో గంజాయిని తరలిస్తున్న ఓ వ్యక్తిని ఖిలావరంగల్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ పోలీసులు, డీటీఎఫ్ ఆధ్వర్యంలో అరెస్టు చేసి 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్ కథనం ప్రకారం.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు ఆదివారం వరంగల్ మీదుగా వెళ్లే పలు రైళ్లల్లో తనిఖీ చేపట్టారు. ఒడిశా రాష్ట్రం అదవగజపతి జిల్లాకు చెందిన సంజయ్‌నాయక్ బ్యాగ్‌లో పది కిలోల ఎండు గంజాయి ప్యాకెట్లు లభించాయి. గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ వెల్లడించారు.

కేంద్ర పురావస్తు శాఖ నిర్లక్ష్యం

- గాలికొదిలేసిన చారిత్రక కట్టడాల పరిరక్షణ
- అగ్నికి కోట మెట్లు పగిలిపోతున్నా పట్టించుకోని వైనం

కోటలో చెత్తను కాల్చడంతో పగిలిపోయిన మెట్లు

ఖిలావరంగల్, జనవరి 28: చారిత్రక కట్టడాల పరిరక్షణలో కేంద్ర పురావస్తు శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. సుందరీకరణ పనులు చేపట్టడం హర్షించదగ విషయమే అయినా అధికారులు, సిబ్బందిలో మాత్రం నిర్లక్ష్యం కనిపిస్తున్నది. ఇన్‌చార్జీలే దగ్గరుండి కోటకు అనుకొని చెత్తను కాల్చి వేయించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చారిత్రక పర్యాటక ఖిల్లాలోని రాతికోటపై పెరిగిన ముళ్ల పొదళ్లు, పిచ్చిమొక్కలు తొలగించే పనికి కొద్ది రోజులుగా సిబ్బంది శ్రీకారం చుట్టారు. అయితే, తొలగించిన చెత్తాచెదారాన్ని ఇతర ప్రాంతాలకు తరలించాల్సింది పోయి కోటకు అనుకొని డంపు చేసి కాల్చి వేస్తున్నారని స్థానికులు ఆరోపించారు. ఫలితంగా కోట మెట్లు వేడికి పగిలిపోవడంతోపాటు పొగకు మసగబారిపోతున్నాయని పర్యాటకులు ఆవేదన వ్యక్తం చేశారు. కోటలో కేంద్ర పురావస్తు శాఖ ఉద్యోగులు, సిబ్బందికి మధ్య ఉన్న విభేదాల వల్లే ఇష్టానుసారంగా పనులు చేస్తున్నారనే ప్రచారం సాగుతున్నది. చారిత్రక కట్టడాలను ధ్వంసం చేసినా, కదిలించినా రూ. 2 లక్షల జరిమానాతోపాటు జైలుశిక్ష ఉంటుందని అక్కడక్కడా కేంద్ర పురావస్తు శాఖ బోర్డులు ఏర్పాటు చేసింది. అయితే ఆ శాఖలో పని చేసే సిబ్బంది కోటను కాపాడాల్సింది పోయి అగ్నికి ఆహుతి చేస్తున్నారని స్థానికులు ధ్వజమెత్తుతున్నారు. కేంద్ర పురావస్తు శాఖ ఉన్నతాధికారులు స్పందించి కోట పరిరక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు, పర్యాటకులు కోరుతున్నారు.

మంత్రిని కలిసిన జిల్లా గోపా కమిటీ

మంత్రికి పుష్పగుచ్ఛం ఇస్తున్న ప్రతినిధులు

ఖిలావరంగల్, జనవరి 28: వరంగల్ జిల్లా గోపా కమిటీ ఆధ్వర్యంలో గౌడ కులస్తులు రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వచ్చే నెలలో కోటలో జరగనున్న వనభోజనాలకు ఆహ్వానించారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బీ లక్ష్మీనారాయణ, రామగోని సుధాకర్, కే కిరణ్ కుమార్, మండ శ్యామ్, గోడిశాల సూరజ్, కన్న సాంబయ్య ఉన్నారు.

రేపు మార్కెట్ ప్రారంభం

ఆత్మకూరు, జనవరి 28 : మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన ఇప్పలకుంట శివారులో గొంది నర్సమ్మ-మల్లారెడ్డి జ్ఞాపకార్థం, బూర గోపాలకృష్ణ స్మారకార్థం ఏర్పాటు చేసిన కూరగాయల మార్కెట్‌ను 30వ తేదీన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు సర్పంచ్ రాజు తెలిపారు. వ్యాపారులు, ప్రజలు మార్కెట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కారుపై వడ్ల బస్తాలు పడి ఒకరి మృతి

- మరో ముగ్గురికి తీవ్రగాయాలు
- లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో ప్రమాదం
- సింగ్యాతండా మలుపు వద్ద ఘటన

సింగ్యాతండా మలుపు వద్ద బోల్తా పడిన లారీ

గీసుగొండ, జనవరి 28 : సింగ్యాతండా మలుపు వద్ద శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో జినుకుల నాగరాజు(60) అక్కడికక్కడే మృతి చెందారు. నర్సంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన జినుకుల నాగరాజు తన భార్య లలిత, కుమారుడు శ్రీకాంత్, కోడలు సింధుతో కలిసి శుక్రవారం తమ సొంత కారులో వేములవాడకు వెళ్లి శనివారం రాత్రి తిరిగి ఇంటికి వస్తున్నారు. ఈ క్రమంలో నర్సంపేట నుంచి హైదరాబాద్‌కు వడ్లబస్తాల లోడ్‌తో వెళ్తున్న లారీ డ్రైవర్‌కు సింగ్యాతండా మలుపు వద్ద ఎదురుగా కారు కనిపించడంతో సడన్ బ్రేక్ వేశాడు. అయితే, లోడ్‌తో ఉన్న లారీ ఒక వైపునకు ఒరగడంతో వడ్ల బస్తాలు కారుపై పడ్డాయి. దీంతో కారులో ఉన్న నాగరాజు అక్కడికక్కడే మృతి చెందగా, శ్రీకాంత్, లలిత, సింధుకు తీవ్ర గాయాలయ్యాయి. బస్తాలు ఒకేసారి కారుపై పడడంతో నలుగురు అందులో ఇరుక్కున్నారు. పెద్ద శబ్దం రావడంతో స్థానికులు వచ్చి కారుపై ఉన్న బస్తాలను తొలగించి వారిని బయటకు తీశారు. గాయాలైన ముగ్గురు వరంగల్‌లోని ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. లారీ బోల్తా పడడంతో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. నాగరాజు కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.

గంజాయి మత్తులో యువత చిత్తు

- కొత్త మత్తుకు అలవాటు పడుతున్న యువత
- శివారు, నిర్జన ప్రదేశాల్లో స్మోకింగ్
- పట్నం నుంచి పల్లెలకు పాకిన మహమ్మారి
- గుట్టుగా విక్రయాలు

సుబేదారి, జనవరి 28 : ఒకరిని చూసి మరొకరు.. చెడు స్నేహాలతో యువత కొత్త మత్తుకు అలవాటు పడుతున్నది. నగరానికి పరిమితమైన గంజాయి స్మోకింగ్, ఇప్పుడు పల్లెలకూ పాకింది. మత్తులో యువకులు ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితి.. ఒకవైపు ఆరోగ్యం దెబ్బతినడం.. మరోవైపు నేర ప్రవృత్తికి దారితీస్తున్నది. నగరంలోని వరంగల్, కాజీపేట రైల్వేస్టేషన్లు, బస్‌స్టేషన్లు, ఉర్సు గుట్ట, హనుమకొండలోని వడ్డేపల్లి, బంధం చెరువు కట్ట ప్రాంతాలు, దేశాయిపేట చిన్నవడ్డేపల్లి చెరువు, ఎనుమాముల మార్కెట్ సమీప ప్రాంతాలు, రంగశాయిపేట బెస్తం చెరువు, ఖిలావరంగల్ రాతికోట, గుండు చెరువు ప్రాంతాలు, నగర శివారు ప్రాంతాలు, కాకతీయ కెనాల్ ప్రాంతాలు, ఔటర్ రింగ్ రోడ్డు, నిర్జన ప్రదేశాలను అడ్డాగా చేసుకొని గంజాయి మాఫియా యువతను ముఖ్యంగా విద్యార్థులను టార్గెట్‌గా చేసుకొని గంజాయి మత్తులో దింపుతున్నది. వాట్సాప్ మెసేజ్‌ల ద్వారా చెప్పిన అడ్డాకు గంజాయి పొట్లాలను పంపిస్తున్నారు. యువత సిగరేట్‌లో గంజాయి పొడిని నింపి స్మోకింగ్ చేస్తున్నారు. మిల్స్‌కాలనీ పోలీసు స్టేషన్ పరిధి ఏసీరెడ్డి నగర్, శివనగర్ ప్రాంతాల్లో డిసెంబర్ 14న ఇద్దరు యువకులు, మరో కళాశాల విద్యార్థి గంజాయి విక్రయిస్తుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. విచారణలో వీరు వరంగల్ రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తుల నుంచి మూడున్నర కిలోల గంజాయి కొనుగోలు చేసి, దాన్ని 50 గ్రాములు చొప్పున ప్యాకెట్లుగా చేసి విక్రయిస్తున్నట్లు తేలింది. కొద్దిరోజుల క్రితం కొత్తూరు జెండా ప్రాంతంలో అద్దెకు ఉంటూ డిగ్రీ చదువుతున్న భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు 4.77కిలోల గంజాయి ప్యాకెట్లతో పోలీసులకు పట్టుబడ్డారు. జనవరి 6న ఐనవోలు మండలం కాపులకనిపర్తి శివారు కెనాల్ వద్ద నలుగురు యువకులు 2కిలోల గంజాయి ప్యాకెట్లు విక్రయిస్తూ దొరికారు. వారిలో ఇద్దరు డిగ్రీ విద్యార్థులు ఉన్నారు. వారం క్రితం హసన్‌పర్తి చెరువు గట్టు వద్ద నలుగురు(వీరిలో ఇద్దరు మైనర్లు) కళాశాల విద్యార్థులకు గంజాయి ప్యాకెట్లు విక్రయిస్తూ పట్టుబడ్డారు. ఇలా గంజాయి ప్యాకెట్లు విక్రయించే బ్యాచ్‌లు నగరంలో, గ్రామీణా ప్రాంతాల్లో చాలానే ఉన్నట్లు తెలుస్తున్నది. ఇతర రాష్ర్టాల నుంచి రైళ్ల ద్వారా గంజాయి తీసుకొచ్చి రహస్యంగా రాత్రి సమయంలో యువతకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది.

స్వామి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

మల్లన్న ఆలయంలో భక్తుల సందడి

ఐనవోలు, జనవరి 28: ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయంలో వారాంతపు జాతరలో భాగంగా భక్తులు ఆదివారం అధిక సంఖ్యలో హాజరై స్వామి వారికి దర్శించుకున్నారు. మేడారం జాతర సమీపిస్తుండడంతో స్వామి దర్శనానికి వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఒగ్గు పూజారులు పట్నాలు వేసి పూర్వీకులను స్తుతిస్తూ కోరిన కోర్కెలు తీర్చాలని మల్లన్నను వేడుకున్నారు. స్వామి, అమ్మవార్లకు భక్తులు ఒడి బియ్యం, వస్త్రాలు, ముత్తయిదవులు సామగ్రిని ముట్టజెప్పారు. ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

'బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలి'

మాట్లాడుతున్న నామాల సత్యనారాయణ

నర్సంపేటరూరల్/ఖానాపురం, జనవరి 28: బీఆర్‌ఎస్ నర్సంపేట నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమవారం పట్టణంలోని పద్మశాలీ గార్డెన్‌లో జరుగనున్న సమావేశానికి మండలంలోని ముఖ్య కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు విధిగా హాజరు కావాలని కోరారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ ఇన్‌చార్జీలు మోతె జయపాల్‌రెడ్డి, కొడారి రవి, మచ్చిక నర్సయ్యగౌడ్, మోతె పద్మనాభరెడ్డి, మోటూరి రవి, పిన్నింటి దేవేందర్‌రెడ్డి, తాళ్లపల్లి రాంప్రసాద్, కడారి కుమారస్వామి పాల్గొన్నారు. అలాగే, నర్సంపేటలో నిర్వహించనున్న నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఖానాపురం ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు పిలుపునిచ్చారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య, బత్తిని శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

ఏకశిల కళాశాలలో స్పార్క్లింగ్ వేడుకలు

కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ తిరుపతిరెడ్డి

హసన్‌పర్తి, జనవరి 28: కాలం విలువ గుర్తించిన వారే విజయం సాధిస్తారని వరంగల్ నిట్ డైరెక్టర్ విద్యాధర్ సుబుద్ధి అన్నారు. పెంబర్తిలోని ఏకశిల టెక్నో స్కూల్‌లో ఏకశిల జూనియర్ కళాశాల స్పార్క్లింగ్ వేడుకలను చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నిట్ డైరెక్టర్‌తోపాటు ఐఆర్‌ఎస్ కమిషనర్, ఇన్‌కాంటాక్స్(ఏపీ, తెలంగాణ) జీవన్‌లాల్ లావుడ్యా హాజరై మాట్లాడారు. కాగా, ఐఐటీ, నిట్, పోటీ పరీక్షల్లో ఎంపికైన ఏకశిల విద్యార్థులకు రూ. 10 వేల నగదు అందజేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డైరెక్టర్లు గౌరు రాజిరెడ్డి, సువిజా-తిరుపతిరెడ్డి, జితేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ తిరుపతిరెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతో క్రమశిక్షణ

కాజీపేట, జనవరి 28 : క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, స్నేహతత్వం అలవడుతుందని కాజీపేట ట్రాఫిక్ సీఐ సుజాత అన్నారు. కాజీపేట పట్టణం సోమిడి శివారులోని తాళ్ల పద్మావతి ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో హడుప్సా జిల్లా అధ్యక్షుడు వర్ధమాన జనార్దన్ అధ్యక్షతన నిర్వహించిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ రెండోరోజు క్రీడల ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం, హడుప్సా ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, కోశాధికారి శంకర్ పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న వడుప్సా నూతన కమిటీ సభ్యులు

వడుప్సా నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

పోచమ్మమైదాన్, జనవరి 28: వరంగల్ జిల్లా వడుప్సా(ట్రస్మా) పూర్తిస్థాయి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎల్‌బీనగర్‌లోని పద్మావతి డిగ్రీ కళాశాలలో జిల్లా అధ్యక్షుడు అంకతి వీరస్వామి అధ్యక్షతన శనివారం రాత్రి మొదటి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా నిస్స జాతీయ ఉపాధ్యక్షుడు జేఎస్ పరంజ్యోతి, సలహాదారు ఎన్ వెంకటేశ్వర్‌రావు హాజరై పాఠశాలల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వడుప్సాలో విశిష్ట సేవలు అందించిన ఆడెపు వెంకటేశ్వర్లు, సమిముల్లాబేగ్, ఎన్ కిరణ్‌కుమార్, గోవిందరాజులు, ఆకుల శ్రీనివాస్, కూచన కవిత, ఎం రాజు, వీ శ్రీనివాస్, ఎస్ వెంకట్రాజం, ఆర్ మాధవి, గౌరీశంకర్, ఏ వినోద్‌కుమార్, నరసింహమూర్తిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ట్రస్మా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఠాకూర్ జ్ఞానేశ్వర్‌సింగ్, ఆడెపు శ్యామ్, అకినెపల్లి సతీశ్‌కుమార్, కోడం శ్రీధర్, ముక్కెర రవీందర్, దాసి సతీశ్‌మూర్తి, కూరపాటి మోహన్, కూచన క్రాంతికుమార్, కొడిమెల రవి, మహ్మద్ నజీర్, ఉస్మాన్, చందర్‌బాబు, సురేందర్, సునీత, సురేశ్, దర్పన్ వాసుదేవ్ పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఖానాపురం, జనవరి 28: పట్టభద్రులు ఫిబ్రవరి 6లోగా ఓటరుగా నమోదు చేసుకోవాలని బీఆర్‌ఎస్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల మండల ఇన్‌చార్జి ఎస్కే మస్తాన్ అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో గ్రాడ్యుయేట్స్ తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆయన వెంట మండల బాధ్యుడు వేల్పుల లింగయ్య ఉన్నారు.

ప్రదర్శన నిర్వహిస్తున్న కళాకారులు

కళాకారులు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి

మనుమకొండ/నయీంనగర్, జనవరి 28 : ప్రజలను చైతన్య పరచడంలో కళాకారులు ముందుండాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు శంకర్ అన్నారు. తెలంగాణ ప్రజా నాట్యమండలి రెండు రోజుల జాతా హైదరాబాద్‌లో ప్రారంభం కాగా, ఆదివారం హనుమకొండలో ముగిసింది. మొదట కాళోజీ విగ్రహానికి పూలమాలలు వేసి, కళాక్షేత్రం వద్ద ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, సమాజంలో మార్పు కోసం ప్రజానాట్య మండలి జాతా చేపట్టామన్నారు. కార్యక్రమంలో జ్యోతి, కర్రె భిక్షపతి, శ్రీనివాస్, నర్సింహ, లక్ష్మీనారాయణ, ఉప్పలయ్య, రమేశ్, రవి, కృష్ణ, బాషుమియా, శ్రీనివాస్, ఎల్లేశ్, రాములు, లక్ష్మణ్, కవిత, ప్రమీల, స్వప్న, సుప్రియ పాల్గొన్నారు.